4	Loan A/C. No(S). : HL25CTP000078398 **1. Mr./Mrs. Jarpula Vinod Kumar** **2. Mr./Mrs. Jadpula Heera Devi** **3. Mr./Mrs. Jarpula Naik** **Add For Sr. No. 1, 2 & 3 :-** H.NO.18-33/1, Jarpula Thanda Andugul,Near Temple, Madgul, Telangana - 509327 **Add For Sr. No. 1, 2 & 3 :** U/C House In Survey No. 267/^I^Anaarkapally Villagemadgul Mandalranga Reddy District-Telangana	**Rs. 30,00,000/-**	**17.07.2026 Rs. 31,06,189/- (Rupees Thirty One Lakhs Six Thousand One Hundred Eighty Nine Only) as on 17.07.2026**	All that piece and parcel of the land bearing Open plot (Newly House Constructed) admeasuring 363.00Sq.Yards or 303.50Sq.Mtrs., In Survey No.267/^^A, Place Situated at Arkapally Village Village of Madgul Revenue Mandal Rangareddy District Telangana State-509327. Document No.8508 of 2023. Under SRO. Ibrahimpatnam. Unit Bounded by : **East:** 12 Feets Wide, Road **West:** 11 Feets Wide Road **North:** 14Feets Wide Road **South:** Land of Jarpula Vivek.

The borrower(s) are hereby advised to comply with the Demand Notice(s) and to pay the demand amount mentioned therein and hereinabove **within 60 days** from the date of this publication together with applicable interest, additional interest, bounce charges, cost and expenses till the date of realization of payment. The borrower(s) may note that **Cholamandalam Investment and Finance Company Ltd.** is a secured creditor and the loan facility availed by the Borrower(s) is a secured debt against the immovable property / properties being the secured asset(s) mortgaged by the borrower(s). In the event borrower(s) are failed to discharge their liabilities in full within the stipulated time, The Secured Creditor shall be entitled to exercise all the rights U/s. 13(4) of the Act to take possession of the secured assets(s) including but not limited to transfer the same by way of sale or by invoking any other remedy available under the Act and the Rules thereunder and realize payment. The Secured Creditor is also empowered to **ATTACH AND / OR SEAL** the secured assets(s) before enforcing the right to sale or transfer. Subsequent to the Sale of the secured assets(s), the Secured Creditor also has a right to initiate separate legal proceedings to recover the balance dues, in case the value of the mortgaged properties is insufficient to cover the dues payable to the Secured Creditor. This remedy is in addition and independent of all the other remedies available to the Secured Creditor under any other law.

The attention of the borrower(s) is invited to Section 13(8) of the Act, in respect of time available, to redeem the secured assets and further to Section 13(13) of the Act, whereby the borrower(s) are restrained / prohibited from disposing of or dealing with the secured asset(s) or transferring by way of sale, lease or otherwise (other than in the ordinary course of business) any of the secured asset(s), without prior written consent of the Secured Creditor and non-compliance with the above is an offence punishable under Section 29 of the said Act. The copy of the Demand Notice is available with the undersigned and the borrower(s) may, if they so desire, can collect the same from the undersigned on any working day during normal office hours.

Sd/-
Authorized Officer
For Cholamandalam Investment and Finance Company Limited

Place : Surayapet, Karimnagar, Khammam, Rangareddy, Telangana
Date : 17.07.2026

IDBI BANK LIMITED

IDBI BANK
CIN: L65190MH2004GOI148838
3rd floor, D. No: 5-9-89/1 and 2, Chapel Road, Hyderabad-500001, Telangana,Tel: 040 67694111/ 67674219 www.idbibank.in, Email: dv.krishna@idbi.co.in

PUBLIC NOTICE FOR SALE THROUGH E-AUCTION SALE OF IMMOVABLE PROPERTIES UNDER SARFAESI Act

The undersigned being the Authorized Officer (AO) on behalf IDBI Bank Limited (IDBI) invites Bids/Offers from reputed and genuine parties for purchase of following immovable property through e-auction under the provisions of Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 (the Act) read with Security Interest (Enforcement) Rules, 2002 (the Rules), possession whereof has been taken by the AO, IDBI Bank Ltd on May 18th, 2023.

Short description of the Immovable Property Mortgaged by Shri. Doraswamy Mohan Rohit Das and Smt. H Shirley Haphzibah ('the Borrowers')	Reserve Price	EMD
Mortgage by deposit of title deeds created by the Borrower/ Mortgager, on 27/04/2022, in respect of its immovable property all that semi furnished Flat bearing number 102, in First Floor, of " LOTUS DWARAKA" having super built-up area admeasuring 1210 Sq Feet (inclusive of common areas, balconies and Car parking) along with an undivided share of 44.40 Sq. yards, out of total extent of 500 Sq. yards, in survey No.218/2, situated at KONDAPUR Village limits, Serlingampally GHMC Circle and Mandal District Rangareddy in the State of Telangana. All that piece and parcel of land comprised in and forming part of above mentioned details which is bounded as follows: **BOUNDARIES FOR ENTIRE LAND: North: 60 Feet Wide Road, South: Plot No. 81, East: Plot No 77,West: Plot No 75** **BOUNDARIES FOR FLAT: Open to SKY, Corridor, Lift Staircase, Open to SKY, Open to Sky**	**₹77,00,000**	**₹7,70,000**

The outstanding dues of IDBI Bank **Rs. 69,88,062.08 (Rupees Sixty Nine Lakh Eighty Eight Thousand Sixty Two and Eight Paisa only) as on July 20th , 2026** + Applicable interest and charges thereon at the contractual rates upon the footing of compound interest, until payment/realization and also legal expenses

Date of Bid form issuance	Date of Inspection	Last Date of submission of Bid	Opening of Bids	Date and time of e-auction
August 03rd , 2026 Onwards Download from www.idbibank.in	**Every working day during August 03, 2026 to August 31st , 2026 during 10.30 am to 5.00 pm only with prior request**	**September 01st , 2026**	**September 01st , 2026**	**September 02nd , 2026 from 11.00 AM to 1:00 PM**

- EMD to be remitted to Account No.28034915010026, IFSC Code: IBKL0000280, Branch Name: IDBI Bank Limited, Kukatpally Branch, Hyderabad, by way of RTGS only in favour of IDBI Bank Ltd.
- Interested bidders shall submit proof of payment along with KYC documents (photo identity and address proofs) like PAN Card (compulsory), Aadhaar Card, Passport, Voter ID card, Driving License etc. in person to the authorized officer at the address given above. Online submission of bids shall not be entertained and rejected. The bidder shall have to submit the bid along with necessary documents and filling formats in person by visiting the AO at the address given above.
- The amount of EMD paid by the interested bidders shall carry no interest. The EMD shall be forfeited if the bidder does not participate in the e-auction by placing the bid. AO may retain EMD of top three bidders up to 3 months from the date of opening of the bids.
- On receipt of the EMD and other stipulated documents, and if same found in order in all respects, such interested Bidders shall be provided with "User id & Password" by e-mail to their valid e-mail addresses (which is mandatory for participating in e-auction) by the e-auction service provider M/S ANTARES SYSTEMS LIMITED
- The successful bidder will be required to deposit 25% of the sale price (less the amount of EMD deposited) on same day at the time of confirmation of sale. The balance amount of the sale price is to be paid within 15 days of the confirmation of the sale or such extended period as may be agreed to by the AO. In case of failure to deposit the balance amount by the successful bidder within the prescribed period, the deposited amount, including EMD, shall be forfeited.

Gist of the terms & conditions appearing in Bid Documents:

a) The immovable property is proposed to be sold on **"as is where is", "as is what is", "whatever there is" and "without recourse basis".**
b) The immovable property shall not be sold below the Reserve Price.
c) The AO will not take responsibility for any dues (Statutory or otherwise) outstanding as on date and yet to fall due, including dues that may affect transfer of property in the name of the successful bidder and such dues, if any, will have to be borne by the successful purchaser. IDBI shall not take any responsibility to provide information on the same. The successful bidder would be required to bear all the necessary expenses like stamp duty, registration, expenses, tax liabilities, if any, etc. for transfer of immovable property.
d) The immovable property mentioned in the Bid Documents are based on the charges/mortgages created by the Borrower/s in favor of IDBI, the details whereof are given in the Bid Documents. Interested parties are requested to verify the details of the immovable property and inspect the records relating to it available with AO on request.
e) The immovable property is being sold free from charges and encumbrances of IDBI only.
f) For e-auction registration/support contact M/S ANTARES SYSTEMS LIMITED., Honganasu", #137/3, Bangalore Mysore Road, Opp. to Metro Pillar P-696, Kengeri, Bangalore – 560 060 or their representative Miss. B M Sushmitha / Mrs. Pooja M Phone Nos. – 89519 44383 / 96861 96751 and website www.bankeauctionwizard.com
g) For detailed terms and conditions of the sale, please refer to the link provided in IDBI Bank's website i.e. www.idbibank.in. For any clarification, the interested parties may contact **Shri D V Krishna Reddy** DGM (Tel: 040 6769 4177, E-mail: dv.krishna@idbi.co.in or **Smt. Vimala Priya Malireddi,** AGM (Mobile 8484012019, E-mail: priya.malireddi@idbi.co.in
h) IDBI and AO do not take responsibility for any errors/omissions/discrepancy/shortfall etc. in the immovable property or for procuring any permissions etc. or for the dues of any authority established by law. IDBI and AO shall not be responsible for any error, inaccuracy or omission in this proclamation of sale.
i) AO reserves the right to accept or reject any or all bids without assigning any reason(s). In case all the bids are rejected, the AO reserves the right to sell the assets by any of the modes as prescribed in the Act.

Place : Hyderabad
Date : July 30, 2026

Sd/-
Authorised Officer, IDBI Bank Limited

దోస్త్ స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి

53,967 మందికి డిగ్రీ ప్రవేశాలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన దోస్త్ -2026 ప్రక్రియలో భాగంగా స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తయింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఎ. దేవసేన గురువారం వివరాలు వెల్లడించారు. ఈ విడతలో మొత్తం 57,690 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోగా, వారిలో 53,967 మందికి సీట్లు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు. సీట్లు పొందిన వారిలో అత్యధికంగా 44,179 మందికి తమ మొదటి ప్రాధాన్యత కళాశాలల్లోనే సీట్లు లభించగా, 9,788 మందికి తదుపరి ప్రాధాన్యతల్లో సీట్లు దక్కాయి. అయితే, వెబ్ ఆప్షన్లు ఇచ్చే సమయంలో చాలా తక్కువ ఆప్షన్లను ఎంచుకోవడం వల్ల 3,723 మంది విద్యార్థులకు ఏ కళాశాలలోనూ సీటు కేటాయించడం సాధ్యపడలేదని అధికారులు వివరించారు.

కామర్స్ వైపే మొగ్గు..

కోర్సుల వారీగా చూస్తే విద్యార్థులు అత్యధికంగా బి.కామ్ వైపు మొగ్గు చూపారు. ఈ విభాగంలో 17,335 మందికి సీట్లు లభించాయి. ఆ తర్వాత ఫిజికల్ సైన్సెస్ విభాగంలో 10,894 మంది, లైఫ్ సైన్సెస్ విభాగంలో 9,592 మంది, ఆర్ట్స్ (బి.ఏ) విభాగంలో 9,073 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. బీబీఏలో 4,411 మందికి, బీసీఏలో 1,734 మందికి సీట్లు కేటాయించబడ్డాయి. బీఎస్సీ ఇతర విభాగాల్లో 724 మంది, బీబీఎం, బీఎస్ డబ్ల్యూ వంటి ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో కూడా విద్యార్థులు సీట్లు సాధించారు. కళాశాలల వారీగా పరిశీలిస్తే, ప్రైవేట్ అన్-ఎయిడెడ్ కళాశాలల్లో అత్యధికంగా 25,586 మందికి సీట్లు లభించగా, ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి (అటానమస్) కళాశాలల్లో 11,852 మందికి, సాధారణ ప్రభుత్వ కళాశాలల్లో 9,617 మందికి ప్రవేశాలు లభించాయి. ఆన్‌లైన్ రిపోర్టింగ్ పూర్తి చేసిన వారు జూలై 31 నుండి ఆగస్టు 1వ తేదీ మధ్యలో తమకు కేటాయించిన కళాశాలలకు నేరుగా వెళ్లి రిపోర్ట్ చేయాలి. విద్యార్థులు తమ కేటాయింపు వివరాలను దోస్త్ వెబ్‌సైట్ లేదా రిజిస్టర్డ్ మొబైల్‌కు వచ్చే ఎస్ఎంఎస్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వని ఓటర్ల వివరాలు ఇవ్వండి

• ఎస్ఈసీకి కాంగ్రెస్ పార్టీ వినతి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్) ఎన్యుమరేషన్ ఫారమ్స్‌ను ఎన్నికల అధికారులకు సమర్పించని 40 లక్షల మంది ఓటర్ల వివరాలను అందజేయాలని ఎన్నికల కమిషనర్‌కు కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) సి సుదర్శన్ రెడ్డికి టీపీసీసీ ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి వెన్నెల గురువారం వినతిపత్రం సమర్పించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు ఎన్యుమరేషన్ ఫామ్స్ తిరిగి సమర్పించని ఓటర్లు లక్షల సంఖ్యలో ఉన్నారని, 2025 ఓటరు జాబితాల్లో ఉన్న వారు ఎన్యుమరేషన్ ఫారాలను బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీఎల్ఓ) ఇవ్వలేదని విషయం జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాచారం ఇచ్చారని వినతిపత్రంలో పేర్కొన్నారు. సర్ ప్రక్రియ గడువు మరో నాలుగు రోజుల్లో ముగియనుండగా, ఇప్పటికీ ఈ ఓటర్లను ఏఎస్డీ లిస్టులో పెట్టడం జరుగుతోందని, దీనివల్ల ఈ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని తెలిపారు. జాబితా ఇస్తే ఎన్నికల అధికారులకు పార్టీ పరంగా బూత్ లెవల్ ఏజెంట్లు సహకరిస్తారని కమిషనర్‌కు తెలియజేశారు. ఎన్నికల ప్రధానాధికారిని కలిసిన వారిలో కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు వాజిద్ హుస్సేన్ కూడా ఉన్నారు.

తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న

మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాబిన్ హుడ్, పోరాటయోధుడు పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పండుగసాయన్న జయంతి, వర్ధంతి తేదీల ఖరారుపై మంత్రి వాకిటి శ్రీహరి గురువారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. సాయన్నపై పుస్తకాలు రచించిన బెక్క జనార్దన్, ఇందిరా దేవి, పండుగ సాయన్న కుటుంబ సభ్యులు పండుగ నర్సిములు, చెన్నయ్య, రాష్ట్ర ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పండుగ సాయన్న సేవా సమితి అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు ప్రభాకర్, బీసీ వెల్ఫేర్ రిటైర్డ్ ఉద్యోగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పండుగ సాయన్న పోరాటం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి నేటి యువతకు తెలియాలంటే చారిత్రక ఆధారాలు, పురావస్తు శాఖ ధ్రువీకరణ వంటి ప్రామాణిక సాక్ష్యాలు అవసరమన్నారు. అందుకోసం పురావస్తు శాఖ వద్ద అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా పండుగ సాయన్న జయంతి, వర్ధంతి తేదీలను నిర్ధారించే ప్రక్రియ చేపట్టాలని, ముదిరాజ్‌ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఎంపీ ఈటల భేటీ

న్యూఢిల్లీ,ఆంధ్రప్రభబ్యూరో: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలిశారు. పలు అభివృద్ధి పనులతో పాటు తెలంగాణ రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఈటల రాజేందర్ కోరారు. కౌకురు దర్గా నుండి బిట్స్ పిలాని వరకు డిఫెన్స్ భూములలో రోడ్డు నిర్మాణం, విస్తరణకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీనితో పాటు డిఫెన్స్ ఏరియాలో పలు రోడ్ల విస్తరణ మరియు సామాన్య ప్రజలకు అనుమతి ఇవ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు. కేంద్ర నాయకత్వం సహకారం, రాష్ట్ర నాయకుల సమన్వయంతో ఈసారి తెలంగాణ గడ్డపై కాషాయజెండా ఎగురవేస్తామని ఈటల రాజేందర్, రాజ్‌నాథ్ సింగ్‌కి వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

• మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

• సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో 3,500 దరఖాస్తులు స్వీకరణ

ఉమ్మడిఖమ్మం,ఆంధ్రప్రభబ్యూరో: ప్రజల సమస్యలను ప్రభుత్వం నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం కల్లూరు, తల్లాడ మండలాలకు సంబంధించి సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొన్నారు. విజ్ఞాపనలను స్వీకరించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో మొత్తం సుమారు 3,500 దరఖాస్తులు అందాయని, వాటిలో 1,800 ఇందిరమ్మ ఇళ్లకు, 500 వరకు రెవెన్యూ సమస్యలకు, 200 పెన్షన్లకు, ఇతర మిగతా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని చెప్పారు. ఇదే విధంగా పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్‌లో 25 వేల దరఖాస్తులు అందగా, వాటిలో 13 వేల దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవేనని తెలిపారు. దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. మరో ఏడాదిన్నరలో రాష్ట్ర వ్యాప్తంగా భూ రీ-సర్వే పూర్తి చేసి శాశ్వత పరిష్కారం అందిస్తామని చెప్పారు. అంతకు ముందు మంత్రి పొంగులేటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ధరణి వ్యవస్థలో జరిగిన అక్రమాలను వెలికితీసేందుకు విచారణ కొనసాగుతోందని, పేదల భూములు ఎలా కబ్జా అయ్యాయో, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు అన్నీ ప్రజలకు వెల్లడవుతాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి భూ సర్వే నిర్వహిస్తున్నామని, త్వరలో నివేదిక సమర్పిస్తామన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ధరణి వల్ల భూములు కోల్పోయిన రైతులకు భూ భారతి ద్వారా న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కన్నుమూత

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి (51) కన్నుమూశారు. గురువారం అర్ధరాత్రి 12.51కి సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. తీవ్రమైన గుండెనొప్పి, నాడీ వ్యవస్థ నిర్వీర్యంతో ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈనెల 26న హన్మకొండలో ఛాతి నొప్పితో సుదర్శన్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు గంటసేపు శ్రమించి సీపీఆర్ చేసిన తరువాత కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం వెంటిలేటర్‌పై ఉంచి సికింద్రాబాద్‌లో యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఎక్మో విధానంలో నిపుణులైన వైద్యుల సహాయంతో అత్యాధునిక వైద్య చికిత్సను అందించారు. అయినా డాక్టర్ల కృషి ఫలించలేదు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన సుదర్శన్‌రెడ్డి 2018లో నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వేములవాడలో వరుణ యాగం

పాల్గొన్న మంత్రులు తుమ్మల, పొన్నం, అడ్లూరి

వేములవాడ,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ భీమేశ్వర ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా వరుణ యాగం నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇందులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎస్పీ మహేష్.బి.గితే కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వరణ యాగం నిర్వహించి రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామన్నారు. రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయనీ, రాబోయే రోజుల్లో విస్తారంగా కురిసి ప్రాజెక్టులు కళకళలాడాలని కోరుకున్నట్టు చెప్పారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ రాజరాజేశ్వరస్వామి దయతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయనీ, మెరుగైన వర్షాల కోసం రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని వివరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న, ధర్మపురి లక్ష్మీనరసింహస్వామిలను వేడుకున్నామన్నారు.

రూ.15.22 కోట్ల పనులకు శ్రీకారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం దాదాపు రూ.15.22 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణ పనులకు రూ.1.65 కోట్లతో శంకుస్థాపన చేశారు. కార్యాలయ గదులు, సుందరీకరణ, పచ్చదనం తదితర పనులు చేపట్టనున్నారు. బస్టాండ్‌ను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గుడి చెరువు వద్ద రూ.12 కోట్లతో అభివృద్ధి చేసిన బండ్ పార్క్‌ను మంత్రులు ప్రారంభించారు. 40 అడుగుల మహాశివుడి విగ్రహం, సప్తమాతృకల విగ్రహాలు, ఫౌంటెన్, వాకింగ్ ట్రాక్, యాంఫి థియేటర్ తదితర సదుపాయాలు ఏర్పాటు చేశారు. బోటింగ్ సదుపాయం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. రగుడు బైపాస్ జంక్షన్ వద్ద రూ.12.50 లక్షలతో ఏర్పాటు చేసిన మోడల్ బస్‌షెల్టర్లను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్‌కుమార్, బొమ్మ శ్రీరామ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాల ప్రచారంపై ప్రభుత్వం ఫోకస్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి పౌరుడికీ స్పష్టంగా చేరేలా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. రెండున్నరేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లేందుకు ప్రజాసంబంధాల అధికారు(పీఆర్ఓ)ల పాత్ర కీలకమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పీఆర్‌వోల శిక్షణ, సామర్థ్యం పెంపునకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం, మంత్రుల వద్ద పనిచేస్తున్న పీఆర్‌వోలు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం ఆదేశించారు. మహిళలకు ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకం, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు బోనస్ నుంచి గిగ్ వర్కర్ల చట్టం వరకు అన్ని వర్గాలకు ప్రాధాన్యమిచ్చేలా ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన చట్టాలు, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం భావిస్తునారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి రైతులు, మహిళలు, యువత, పేదలకు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి కుటుంబానికీ చేరేలా నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఈ దిశగా ముఖ్యమంత్రి సీపీఆర్‌వో గుర్రం మల్సూర్ నేతృత్వంలోని బృందం మంత్రుల పీఆర్‌వోలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహిస్తోంది.

పంచాయతీ నిధుల మళ్లింపుపై విచారణ జరపాలి

కేంద్ర, రాష్ట్రమంత్రులకు బండి సంజయ్ లేఖ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ గ్రామ పంచాయతీలకు కేంద్రం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే ఆరోపణలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి ప్రస్తావించారు. ఆర్థికసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా నిధులను ఖర్చు చేయాలని గ్రామ సర్పంచులపై అధికారులు ఒత్తిడి తెస్తున్నారని, ఈ వ్యవహారంపై పలువురు సర్పంచులు తనకు ఫిర్యాదులు చేశారని, ఈ అంశంపై కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖలు రాసి, నిష్పక్షిక విచారణ చేపట్టాలని కోరారు. ఇటీవల ఇదే అంశంపైనా బండి సంజయ్ కేంద్ర మంత్రికి లేఖ రాయగా, ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి శాఖ కమిషనర్ దివ్యదేవరాజన్ ప్రెస్ నోట్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అనంతరం సర్పంచులు నుంచి తనకు అందిన ఫిర్యాదులను, కేంద్ర ఆర్థికసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా నిధులు ఖర్చు చేసినట్లు పేర్కొంటున్న ఆధారాలను తాజా లేఖలకు జత చేసినట్టు బండి సంజయ్ తెలిపారు. నిధుల వినియోగంలో పారదర్శకతతప్పనిసరిగా పాటించాలని సూచించారు.

విద్యావ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ప్రభుత్వం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: చదువు సంధ్యలు లేని సీఎం రేవంత్ రెడ్డి ఆధీనంలోని విద్యాశాఖ భ్రష్టు పట్టిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్స్ వేస్ట్ అని సీఎం అనే ముందు తానేంటో ఆత్మ పరిశీలన చేసుకుంటే బాగుండేదని అన్నారు. ఎమ్మెల్యే లుగా పోటీ చేసే వయస్సు 21 తగ్గించాలని రాహుల్ గాంధీ ప్రకటించి పార్లమెంట్ లో బిల్లు పెడితే సాధ్యమవుతుందే కాని రేవంత్‌రెడ్డి ప్రకటనలకు, అసెంబ్లీ సమావేశాలతో కాదని చెప్పారు.

గురురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగదీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యా బుద్ధులు లేని రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను ఎలా బాగుచేస్తారని ప్రశ్నించారు. తల్లిదండ్రులుఎంతో శ్రమకు ఓర్చి తమ బిడ్డలను ఇంజనీరింగ్ చదివిస్తుంటే సీఎం హోదాలో ఉండి ఇంజనీరింగ్ విద్యార్థులను క్రిమినల్స్ అని సంబోధించడం ఆక్షేపణీయమని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను కొనాల్సివస్తోందని పంటలు పండించొద్దంటూ రైతులపై ప్రభుత్వం ఆంక్షలు పెడుతున్నదని దుయ్యబట్టారు. వడ్లు కొనాల్సి వస్తే బోనస్ ఇవ్వాల్సిఉంటుందని వరి పండించకుండా రేవంత్ రెడ్డి కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సూర్యపేట వరకు నీళ్లు ఇవ్వాలంటే కన్నెపల్లి ఆన్ చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదని విచారం వ్యక్తం చేశారు.

నల్గొండలో అక్రమ అబార్షన్ కిట్ల కలకలం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: చెల్లు బాటు అయ్యే కొనుగోలు బిల్లులు లేకుండా విక్రయానికి అక్రమంగా నిల్వ చేసిన 113 అబార్షన్ కిట్లను తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు నల్గొండలో స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం బజార్‌లోని శ్రీలక్ష్మీ మెడికల్ ఏజెన్సీస్‌పై బుధవారం అధికారులు దాడి చేసి ఈ అక్రమ నిల్వలను గుర్తించారు. తనిఖీల్లో సేఫ్ టి కిట్ పేరుతో ఉన్న 113 ఎంటీపీ కిట్లు బయటపడ్డా యి. వీటి గడువు తేదీ 2028 ఫిబ్ర వరిగా ఉంది. హరిద్వార్‌కు చెందిన ఫార్మాసుటికల్స్ తయారు చేసినవిగా కిట్లపై లేబులింగ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.